ప్రభుత్వ బడుల అభివృద్ధికి కృషి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ


గూపన్‌పల్లిలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు అందజేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని గూపన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను వేగంగా పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. కాంట్రాక్టర్ ఇంజినీర్లతో ఫోన్లో సంభాషించారు. పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తానని హెచ్‌ఎంకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని పాఠశాలు అన్ని కొత్తగా మారుతున్నాయని అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి నోచుకోలేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేశారు. శకుంతలాదేవి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, జయసాగర్, మంజులత, లక్ష్మణ్, అంజయ్య, దేవేందర్, ఉమాదేవి, శ్యామల, కవిత ఉన్నారు. అలాగే నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెప్మా ఏపీడీ రవీందర్ యూనిఫాంలను అందజేశారు. హెచ్‌ఎం అమర్‌నాథ్, ఇన్‌చార్జి ఎంపీడీవో మధురిమ, డీపీఎం సాయిలు, ఏపీఎం మహేష్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.


గుండారం గ్రామంలో..


మెంట్రాజ్‌పల్లి గ్రామంలో..

డిచ్‌పల్లి: మండలం మెంట్రాజ్‌పల్లి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డిచ్‌పల్లి ఎంపీపీ చిన్నోల్ల నర్సయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ ప్రభాకర్, ఎంఈవో రాజగంగారాం, వైస్ ఎంపీపీ దండుగుల సాయిలు, ఎంపీటీసీ సౌమ్య సుదీర్ తదితరులతో కలిసి విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు. సొసైటీ చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ నవీన్, ఏపీఎం రజిత, కాంప్లెక్స్ హెచ్‌ఎం సంధ్యానాయక్, హైస్కూల్ హెచ్‌ఎం రాజ్యలక్ష్మీ, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం సంగీత, సీఆర్‌పీ అంబదాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

‘జై విజ్ఞాన్’ పుస్తకానికి పురస్కారం


జై విజ్ఞాన్ పుస్తకం..

సుభాష్‌నగర్: కవి, బాలసాహితీవేత్త, ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు రచించిన ‘జై విజ్ఞాన్’ పుస్తకం పెందోట సాహితీ పురస్కారం–2024కు ఎంపికైనట్లు సంస్థ అధ్యక్షుడు పెందోట వేంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగిన పోటీల్లో బాలసాహిత్య విభాగంలో జై విజ్ఞాన్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. బడి పిల్లల కోసం డాక్టర్ కాసర్ల రాసిన ఈ ‘జై విజ్ఞాన్’ పుస్తకంలో మొత్తం పది నాటికలున్నాయి. ఈ నాటికలన్నీ పాఠశాలల్లో వివిధ సందర్భాల్లో వేదికల మీద ప్రదర్శించడానికి యోగ్యంగా ఉన్నాయి. ఆకాశవాణి రేడియో ద్వారా ఎనిమిది నాటికలు ప్రసారయ్యాయి. ఇందూరు జిల్లా బాలసా హిత్య వేదిక అధ్యక్షులైన ఆయనకు పెందోట పురస్కారం ల భించడంపై వేదిక ప్రధానకార్యదర్శి ప్రవీణ్‌శర్మ, ఉపాధ్యక్షుడు గంట్యాల ప్రసాద్,కోశాధికారి చింతల శ్రీనివాస గుప్త, మహిళా కార్యదర్శి డాక్టర్ శార ద, కార్యదర్శులు తంగుడిగె శ్రీనివాస్, సుంకరి గంగాధర్ అభినందనలు తెలియజేశారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం



సతీశ్‌రెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. సిరికొండ మండల అధ్యక్షుడికి..

డిచ్‌పల్లి: మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బర్ధిపూర్ గ్రామానికి చెందిన గుర్జాల సతీశ్‌రెడ్డి నియామకమయ్యారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గురువారం తన క్యాంపు కార్యాలయంలో సతీష్‌రెడ్డికి నియామకపత్రం అందజేశారు. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నాయకులు శేఖర్‌గౌడ్, శివసేనారెడ్డి, విఘ్నేష్ యాదవ్, రామర్తి గోపి, ఉమ్మాజి నరేష్ కుమార్, అమృతాపూర్ గంగాధర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ధర్పల్లి: సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా మలావత్ జీవన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని గురువారం జీవన్‌కు అందజేశారు. విక్కీ యాదవ్, నరేష్, నాయకులు భాస్కర్‌రెడ్డి, సంతోష్ నాయక్, మోజీరామ్, మురళి పాల్గొన్నారు.


మోపాల్ మండల అధ్యక్షుడికి..

మోపాల్: మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంచిప్ప గ్రామానికి చెందిన తూర్పు రాజేష్ నియమితులయ్యారు. ఈమేరకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. న్యాల్‌కల్ మాజీ సర్పంచి గంగాప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ఖలీల్‌వాడి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో కోర్టు ఉద్యోగులు, అడ్వకేట్లు, కక్షిదారులకు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. కార్యకమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ జడ్జి పద్మావతి, జడ్జి కుష్బూ ఉపాధ్యాయ, ఫైర్ ఆఫీసర్ నర్సింగ్‌రావు, సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ పాల్గొన్నారు.


న్యాయవాదులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సమాచారం..

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధులకు పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్–2, 3 పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 45 రోజుల పాటు శిక్షణ కొనసాగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 18 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 99489 56994, 97003 51786 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

17న షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికలు

నిజామాబాద్‌నాగారం: జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17న జిల్లా స్థాయి ఎంపికలు మోపాల్ మండల కేంద్రంలోని ఫిట్‌నెస్ ఇండోర్ స్టేడియంలో ఉదయం 9.30గంటలకు ఉంటాయని జిల్లా అధ్యక్షుడు కర్నాటి వాసు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్–15, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు, స్త్రీ, పురుషులకు సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో ఎంపికలు ఉంటాయన్నారు. క్రీడాకారులు ఆధార్‌కార్డు తీసుకొని రావాలని సూచించారు.

పెండింగ్ బిల్లుల విడుదల

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను విడుదల చేసినట్లు డీఈవో దుర్గాప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటి నుంచి 8వ తరగతి వరకు కుకింగ్ ధరలు రూ. 3,81,59,498, సీసీహెచ్‌ల గౌరవ వేతనం రూ. 78లక్షల86 వేల బడ్జెన్‌ను మండలాల వారీగా ఎంఈవోల అకౌంట్లకు రిలీజ్ చేసినట్లు వెల్లడించారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి



ఖలీల్‌వాడి: న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌గౌడ్ అన్నారు. జగన్మోహన్‌గౌడ్ ఇటీవల రాష్ట్ర న్యాయవాద ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా గురువారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో జగన్మోహన్‌గౌడ్‌ను న్యాయవాదులు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లాయర్లకు హెల్త్ ఇన్సూరెన్స్, న్యాయవాద సంక్షేమ నిధి పెంపు, యువ న్యాయవాదుల స్టైఫండ్ ఇప్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. న్యాయవాది జెస్సు ఆనిల్ కుమార్, రాజ్‌కుమార్ సుబేదార్, రాజు, వసంతరావు, పిల్లి శ్రీకాంత్, నారాయణదాసు, మాణిక్ రాజ్, రవి, రఘువీర్, శ్రీమన్, సాహితీ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ధర్పల్లి: వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు వివరించారు. మండల కేంద్రంలో గురువారం పర్యావరణం పరిసరాల పరిశుభ్రత , బడిబాట కార్యక్రమంపై జిల్లా పౌర సమాచార శాఖ ఆధ్వర్యంలో కళాబృందం అవగాహన కల్పించారు. బడి బయట పిల్లలు అందరూ బడిబాట పట్టి చదువుకొని విద్యావంతులు కావాలని కళాకారులు సూచించారు. కళాకారులు క్రాంతి కుమార్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



ధర్పల్లి: సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో గురువారం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర జనరల్ కౌన్సిలింగ్ కార్యక్రమ పోస్టర్లను సంఘ నాయకులు, బీడీ కార్మికులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఐఎఫ్‌టీయూ నాయకులు తాళ్ల రమేష్ మాట్లాడుతూ.. భద్రాద్రి జిల్లాలో ఈనెల 23న జరిగే ఐఎఫ్‌టీయూ రాష్ట్ర జనరల్ కౌన్సిలింగ్ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. కార్మికులు సాధించుకున్న చట్టాలను, హక్కులను మోదీ ప్రభుత్వం రద్దు చేయడం బాధాకరమన్నారు. గంగాధర్, మారుతి, బీరయ్య, సురేష్, బొరన్న పాల్గొన్నారు.

త్రయంబకపేట్‌ని గ్రామ పంచాయతీగా మార్చాలి



ఇందల్వాయి: మండలంలోని రంజిత్‌నాయక్ తండా గ్రామ పరిధిలో ఉన్న త్రయంబకపేట్‌ని గ్రామ పంచాయతీగా మార్చాలని గ్రామస్తులు కోరారు. ఈమేరకు గురువారం వారు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రం అందించారు. రంజిత్‌నాయక్ తండా పూర్తిగా ఎస్టీ రిజర్వ్‌గా ఉండటంతో బీసీలైన తమకు రాజకీయపరమైన అవకాశాలు లభించడం లేదని, తమకు నిధుల కేటాయింపులో న్యాయం జరగడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్రయంబక్‌పేట్‌ని గ్రామ పంచాయతీగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, చిన్న సాయిలు, పోతన్న, సురేందర్, పెద్దబాలయ్య ఉన్నారు.

శిథిలావస్థలో వాటర్‌ట్యాంక్



ఇందల్వాయి: మండలంలోని లోలం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మంచి నీటి ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని, అపరిశుభ్రంగా మారింది. అయినా ఈ ట్యాంక్ ద్వారానే నీటిని సరఫరా చేయడంపై పలువురు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్‌ను సరిగా శుభ్రం చేయకపోవడం వల్ల నాచు పట్టిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి నూతన ట్యాంక్‌ని నిర్మించాలని కోరుతున్నారు.

చెక్‌పోస్టు తనిఖీ

నందిపేట్(ఆర్మూర్): బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణా జరుగకుండా నందిపేట మండలంలోని ఉమ్మెడ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును గురువారం మండల వెటర్నరీ అధికారి హన్మంత్‌రెడ్డి తనిఖీ చేశారు. రాత్రి సమయంలో పశువుల అక్రమ రవాణ జరుగనున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి ఆయన సూచించారు.

నాగుపాముకు చికిత్స

నందిపేట్: గాయపడ్డ నాగుపాముకు మండల వెటర్నరీ డాక్టర్ గురువారం చికిత్స చేశారు. మండల కేంద్రంలో స్నేక్ స్నాచర్ మున్నా నాగుపామును ఓ ప్రాంతంలో పట్టుకున్న సందర్భంలో పాముకు గాయమైంది. దీంతో అతను స్థానిక పశు వైద్యకార్యాలయానికి తీసుకురాగా గాయపడిన నాగుపాముకు డాక్టర్ హన్మంత్‌రెడ్డి చికిత్స చేశారు. అనంతరం అటవీ ప్రాంతంలో వదిలివేసినట్లు స్నేక్ స్నాచర్ మున్నా తెలిపారు.

నేటి చిత్రం..


శ్రీజనప్రియనగర్ కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ

అధ్వానంగా డ్రెయినేజీ

నగరంలోని ముబారక్‌నగర్ శ్రీజనప్రియనగర్ కాలనీలో డ్రెయినేజీ అధ్వానంగా మారింది. మురికినీరు నిల్వ ఉండటంతోపాటు పిచ్చిమొక్కలు మొలుస్తున్నాయని దీంతో దోమలు విజృంభిస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి డ్రెయినేజీని శుభ్రం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై అశోక్

ఖలీల్‌వాడి: యువత గంజాయి, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఐదవ టౌన్ ఎస్సై అశోక్ అన్నారు. నగరంలోని 80క్వార్టర్స్‌లో గురువారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. మహిళల భద్రత కోసం రక్షణగా నిజామాబాద్ షీ టీమ్ రక్షణ కల్పిస్తుందన్నారు. సహాయం కోసం నిజామాబాద్ షీటీమ్స్ 8712659795 లేదా డయల్ 100కి ఫోన్ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు గురించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930ను సంప్రదించాలన్నారు. కళాబృందం సభ్యులు తదితరులున్నారు.

రాధిక మోరేకు డాక్టరేట్


రాధిక మోరేను అభినందిస్తున్న అధ్యాపకులు

తెయూ(డిచ్‌పల్లి): తెయూ రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధక విద్యార్థిని రాధిక మోరే డాక్టరేట్ సాధించారు. తెయూ రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకుడు జి బాలకృష్ణన్ పర్యవేక్షణలో ×డిజైన్, సింతసిస్ అండ్ బయోలాజికల్ ఎవల్యూషన్ ఆఫ్ పైరిడిన్, పైపరజిన్, ఫినైల్ ప్రొపైయోనిక్ ట్రయజోల్ ఎనలాగ్స్ అస్ యాంటీ క్యాన్సర్ అండ్ యాంటీ మైక్రోబైల్ ఏజెంట్¤ అనే అంశంపై రాధిక పరిశోధన పూర్తి చేసి సిద్ధాంత గ్రంథం సమర్పించారు. కార్యక్రమంలో తెయూ రసాయన శాస్త్ర విభాగాధిపతి నాగరాజు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీహెచ్.ఆరతి, కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం అరుణ, అధ్యాపకులు సాయిలు, నాగరాజు, డేనియల్, నాగేంద్రబాబు, సురేష్, అబ్దుల్ కవి, మహేందర్, ప్రవీణ్ మామిడాల, సంపత్ కుమార్, రఘువీర్, గంగాధర్, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. డాక్టరేట్ సాధించిన రాధికను రిజిస్ట్రార్ యాదగిరి, అధ్యాపకులు అభినందించి, శాలువాతో సత్కరించారు.

బ్లూమింగ్ బర్డ్స్ స్కూల్‌లో బుక్స్ విక్రయాల గది సీజ్

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తుండడంతో ఏబీవీపీ నాయకులు గురువారం అడ్డుకున్నారు. ఎంఈవోకు సమాచారం అందించి పుస్తకాల గదిని సీజ్ చేయించేలా చేశారు. ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కై రి శశిధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దామ సునీల్, జగదీష్, బాలకృష్ణ మారుతి, రాజు, రామకృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,500	వెండి (కిలో)	91,500
22 క్యారెట్స్	66,877		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	35	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	90
బీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	90	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	80	గోబిపువ్వు	25	50
వంకాయ	35	60	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	50	80
మెంతికూర	70	100	చామగడ్డ	50	80
కొత్తిమీర	120	150	గోరుచిక్కుడు	80	100
పుదీనా	70	100	చిక్కుడుకాయ	60	120
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.50, 01.45, 4.40,7.35,10.30
స్క్రీన్-2	హరోంహర(తెలుగు)-1.40 ,7.30,10.30; నీ దారే నీ కథ(తెలుగు)- 4.45
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)-10.40,4.45, 10.40 - ఇంద్రనీ(తెలుగు)-1.30; మ్యూజిక్ షాప్ మూర్తి(తెలుగు)-7.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	హరోంహర(తెలుగు)-10.45,7.25, 10.40; ఇన్‌సైడ్-2(3డీ ఇంగ్లీష్) -2.00; మహారాజా(తెలుగు)-4.20
స్క్రీన్-2	ఇన్‌సైడ్ అవుట్-2(3డీ ఇంగ్లీష్)-11.25 5.00; మనమే(తెలుగు)-1.45,7.20, 10.35
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)-10.45 10.40; మ్యూజిక్‌షాప్ మూర్తి (తెలుగు)- 1.50; హరోంహర(తెలుగు)-4.40; నీ దారే నీ కథ(తెలుగు) -7.55
స్క్రీన్-4	చందు చాంపియన్(హిందీ)-10.15,1.25,7.20,10.30; ముంజె (హిందీ)- 4.35
దేవి	మహారాజా (తెలుగు)
నటరాజ్	చందు చాంపియన్(హిందీ)
విజయ్	హరోంహర(తెలుగు)

సంక్షిప్తం

నేడు ధర్మారం(బి) లో రక్తదాన శిబిరం

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో శుక్రవారం ‘ప్రపంచ రక్త దాతల దినోత్సవం’ సందర్భంగా సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

కొనసాగుతున్న సర్వే

ధర్పల్లి: మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అధికారులు గురువారం ఇంటింటికీ తిరుగుతూ కుళాయి సర్వే నిర్వహించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా, కనెక్షన్ల వివరాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వివరాలను యాప్‌లో నమోదు చేశారు. ఎంపీవో రాజేష్ , జీపీ కార్యదర్శి సైపుద్దీన్ తదితరులు ఉన్నారు.

అనాథ శవాలకు అంత్యక్రియలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని దేవి థియేటర్ పక్కన గల సార్వజనిక్ స్మశాన వాటికలో రెండు అనాథ శవాలకు గురువారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు మద్దుకూరి సాయిబాబు, కాసుల సాయితేజ, జయదేవ్, పోలీస్ సిబ్బంది నర్సింగ్ పాల్గొన్నారు

చెట్టు నరికేసినందుకు జరిమానా

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్‌పూర్ గ్రామంలో వేప చెట్టు నరికేసినందుకు గురువారం చిన్న సాయిలు అనే వ్యక్తికి అటవీశాఖ అధికారులు రూ.6వేల జరిమానా విధించారు. చెట్టు నరికివేతపై ఫిర్యాదు రావడంతో ఎఫ్ఆర్‌వో రాధిక పరిశీలించారు. వాల్టాచట్టం ప్రకారం చిన్న సాయిలుకు జరిమానా విధించారు. ఆయన చలాన రూపంలో జరిమానాను చెల్లించారని సెక్షన్ ఆఫీసర్ సాయికృష్ణ తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరూ చెట్లు నరికివేయవద్దని ఆయన సూచించారు.

పదోన్నతుల్లో సీనియర్లకు అవకాశం ఇవ్వాలి

నిజామాబాద్‌అర్బన్: ఉపాధ్యాయ బదిలీల్లో సీనియర్లకు అవకాశం ఇవ్వాలని స్కూల్ అసిస్టెంట్ టీచర్లు కోరారు. ఈమేరకు గురువారం వారు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌కు విన్నవించారు. తెలుగు, హిందీ, ఉర్దూ, పీడీల అప్‌గ్రేడేషన్, పదోన్నతులలో సీనియర్ తెలుగు, హిందీ, ఉర్దూ, పీడీలకు అన్యాయం జరుగుతుందన్నారు. జోన్లవారీగా బదిలీలను పదోన్నతులను క్రమంగా తీసుకొని ఈ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు స్వామినాయక్, మహేష్ కులకర్ణి, అజయ్‌కుమార్, శ్రీనివాస్, యాకూబ్‌అలీ, కేసిలింగం, రాజ్‌నారాయణ, మహేష్ కడియాలు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండు స్కూల్ బస్సులు సీజ్



ఖలీల్‌వాడి: నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో ఆర్టీవో అధికారులు గురువారం స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. రెండు స్కూల్ బస్సులకు ఫిటెనెస్ లేకపోవడంతో సీజ్ చేసినట్లు జిల్లా రవాణశాఖ అధికారి ఉమామహేశ్వరరావు తెలిపారు. స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సులకు ఫిటెనెస్ పరీక్షలు చేయించాలని లేకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు. తనిఖీలో ఎంవీఐ కిరణ్, సిబ్బంది ఉన్నారు.